# పత్రికా ప్రకటన

**తేది: 15.08.2023**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డిలు వర్శిటీ నూతన అకడమిక్ భవనం వద్దనున్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వర్శిటీ ప్రాంగణంలోని శ్రీకృష్ణదేవరాయులు విగ్రహం, సరస్వతీ దేవి విగ్రహం, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వర్శిటీ ఎన్‌సిసి క్యాడెట్లు కవాతు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం ఆచార్య తుమ్మల రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశానికి ప్రాణత్యాగాలు చేసిన ప్రతి ఒక్క మహాత్ముడిని స్మరించుకోవడం మన బాధ్యతగా తీసుకోవాలన్నారు. మనం చాలా అదృష్టవంతులని స్వాతంత్ర్య భారతంలో తలెత్తుకుని జీవిస్తున్నామన్నారు. ఈ స్వాతంత్ర్య పోరాటం దాదాపు 1857లో మొదలై 1905లో దాదాపు ఉధృతమైందన్నారు. ఎక్కడో ఉన్న బ్రిటీషు పాలకులు భారతదేశాన్ని అనేక రకాలుగా ఓ పక్క పాలిస్తూ.. మరో పక్క పీడస్తూ వచ్చారన్నారు. స్వాతంత్ర్యం మా జన్మహక్కని అనేక మంది స్వాతంత్ర్య పోరాట యోధులు పోరాటం చేస్తే మనం ప్రస్తుతం మనం అనుభవిస్తున్నామని అన్నారు. దాదాపు ఆ కాలంలో పుట్టిన వారందరూ స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నారని, విద్యార్థులు సైతం విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని అన్నారు. మహాత్మా గాంధీ, లాలా లజపతిరావ్, తిలక్, భగత్‌సింగ్, సుభాష్‌చంద్రబోస్ ఇలా అనేక మంది స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం అర్పించారన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలు చేశారని.. చివరగా క్విట్ ఇండియా లాంటి ఉద్యమాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టారని అన్నారు. అంతటి వీరులు మనకిచ్చిన స్వాతంత్ర్యాన్ని మనం సద్వినియోగం చేసుకుని దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య వల్లూరు లోకనాథం, డీన్లు, విభాగాధిపతులు, బోధనా బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**





















